
# జనరేషన్ గ్యాప్

**పొన్నాడ సత్యప్రకాశరావు**



**1980వ సంవత్సరములో.....**

**ఓ అబ్బాయి.....**

అబ్బబ్బ! ఉద్యోగం వచ్చి మూడు రోజులయ్యిందో లేదో అప్పుడే పెళ్ళి.... పెళ్ళి.... అంటూ చంపేస్తున్నారు ఇంట్లో.... నా జీతం నాకు, అమ్మ, నాన్నగార్లకే చాలదు.... ఇంక నాలుగో వ్యక్తిని పోషించటం ఎలా? పోషించటం అంటే కేవలం తిండి పెట్టడం కాదు కదా.... పెళ్ళాన్ని పోషించలేవా అని అడుగుతున్నారు..... నేను అనుకున్న రీతిలో జీవితాన్ని గడపాలి అంటే నా ఆదాయం చాలదు. ఇప్పుడే వద్దు... రెండేళ్ళు పోయాక చూద్దామంటే ఏం ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనేది నా కోరిక. ఒకరినొకరు అర్థం చేసుకొన్న తరువాతే సంసార జీవితం మొదలు పెట్టాలి అనేది నా అభిమతం.... అయితే ఇది ఇంట్లో ఎలా చెప్పాలో తెలియక ఇంకో రెండేళ్ళ దాకా చేసుకోను పొమ్మన్నాను.... పైగా నాకు మా అమ్మకంటె నాన్నగారంటెనే చాలా ఇష్టం.... నా నలుగురి అక్కయ్యల పెళ్ళిళ్ళకి నా చదువుకి ఎంతో కష్టపడ్డారు..... రిటైర్ అయినా కూడా ఇంకా ఏదో జాబు చేస్తూనే ఉన్నారు..... అందుకే నాకు ఉద్యోగం రాగానే వారి చేత ఉద్యోగం మాన్పించేశాను.... వారు చూసిన సంబంధం ఒప్పుకొంటే ఆ వచ్చే మహాతల్లి అమ్మని, నాన్నగార్ని ఎలా చూస్తుందో?! అందుకే నా పరిస్థితులని వివరించి ఇష్టపడిన వాళ్ళనే





రెండేళ్ళలో లక్షాధికారి వవుతావా? అని అడుగుతున్నారు.... రెండేళ్ళు ఆగితే ఏదో కలిసొస్తుందని కాదు. నాకు ఉద్యోగం వచ్చినప్పటి నుంచి పిల్లనివ్వడానికి బంధువులు, తెలిసినవాళ్ళు అమ్మ నాన్నగార్ల చుట్టూ తిరుగుతున్నారని తెలుసు. ఎరేంజ్డ్ మ్యారేజ్ కాకుండా నా జీవిత భాగస్వామిని నేనే స్వయంగా చేసుకొందామని ఉంది.....

**ఓ నాన్నగారు....**

మారే కాలంతో బాటు మా తరాన్ని కూడా మారమంటోంది నేటితరం... కాని ఎందుకు మారాలి? ఏం చూసి మారాలి? మా కన్నా వీళ్ళెందులో గొప్ప? పెద్దలని గౌరవించాలనేది మేం నేర్చుకొన్న మొదటి పాఠం. నా పదిహేడో ఏట నాన్నగారు నన్ను పిలిచి "ఒరేయ్ మామయ్య కూతురు సుబ్బలక్ష్మితో నీ పెళ్ళి నిశ్చయం చేశానురా.... వచ్చే నెలలోనే ముహూర్తం" అంటే "అలాగే" అన్నాను.... ఎప్పుడో చూసిన సుబ్బలక్ష్మి